19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 05 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 4 :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మడంలంలోని కల్లడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సామాజిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంత మంది ఇన్, ఔట్ పేషెంట్ వస్తున్నారో




ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు 2లో



## అల్ఫోర్స్‌లో ఘనంగా ఓనమ్ వేడుకలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 4:** కేరళలో జరుపుకునే అతి ముఖ్యమైన పెద్ద పండుగల్లో ఓనమ్ ఒకటని తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగను ఎంత బాగా జరుపుకుంటామో కేరళలో అంతే సందడిగా ఓనమ్ పండుగను జరుపుకుంటారని చేసుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకురాలు డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డి అన్నారు. మల్యాల ఎక్స్ రోడ్డులోని అల్ఫోర్స్ పాఠశాలలో గురువారం నిర్వహించిన ఓనమ్ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులు తాము పండించిన పంట కోతకు రావడంతో అందుకు ఆనందపడుతూ చేసుకునే పండగ ఓనమ్ అని, పురాణాల ప్రకారం 10 రోజుల ఓనమ్ పండగను గొప్ప మహా రాజైన మహాబలిని ఆహ్వానించే సంస్థగా జరుపుకుంటారన్నారు. 10 రోజుల ఈ పండగలోఈ రెండు రోజులను మాత్రం కేరళ ప్రజలు చాలా ముఖ్యమైన రోజులుగా భావిస్తారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు ఈ సాంప్రదాయ దుస్తులలో హాజరై పూలతో రంగవల్లికలు వేసి వాటిని మధ్యలో దీపాలు పెట్టి వెలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు

### జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 4 :** శాంతియుత వాతావరణంలో, ఇబ్బందులు లేకుండా గణేష్ నిమజ్జనం పూర్తి చేయాలని జగిత్యాల జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సూచించారు.గురువారం ధర్మపురి గోదావరి నదిలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు కలెక్టర్ పరిశీలించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల కోసం గణేష్ నిమజ్జనం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, భారీ వినాయకులకు అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను



తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో ఎలాంటి పని చేస్తూ ప్రశాంత వాతావరణం లో నిమజ్జనం జరిగేలా చూడాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని తెలిపారు.నదిలో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు, అధికారులు పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

### -మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌలపై సిద్ధం చేయాలి
### -డ్రైనేజ్, నీటి సమస్య పరిష్కరించాలి
### -ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ మీద తయారుచేయాలని నిర్వాహకులకు సూచించారు. డ్రైనేజీ, నీటి సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు రిజిస్టర్ల పరిశీలించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో నిత్యం అన్ని పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని, అభ్యాసన సామర్థ్యాల ఆధారంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో

## ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 4 :** ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని ఈ వృత్తి ద్వారానే సమాజానికి ఎంతో మేలు జరుగుతుం దని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని వివిధ అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముంద స్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడా రు. ప్రారంభానికి ముందు వారు ప్రాం గణాలలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సంకల్పానికి మారు పేరని మరియు నిస్వార్థతకు వారు గొప్ప



నిర్వచనమని చెప్పారు. తనదైన శైలిలో నిర్వాహణ కొనసాగించి దేశ ప్రజల హృదయాలలో జరిగిన చెరగని ముద్ర వేసుకున్నటువంటి మహనీయుడు వారని గుర్తు చేశారు. వారి జయంతిని పరిష్క రించుకొని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవడం ఒక గొప్ప అనుభూతినిస్తుందని వారు చెప్పా రు.ఉపాధ్యాయుల ద్వారానే ఉత్తమమైన సమాజం ఏర్పడుతుందని మరియు విద్యార్థులు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలు వారి ద్వారానే సాధ్యమవు తుందని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ చదువు నేర్పిన గురువులను ఎప్పుడు కూడా గుర్తు పెట్టుకోవాలని మరియు వారు తెలిపినటువంటి విషయాన్ని పాటిస్తూ విజయాలను చాలా సులువుగా సాధించాలని సూచించారు.ప్రతి విద్యార్థి కూడా సర్వేపల్లి -2లో

## మెట్‌పల్లి డిఎల్పివోగా సలీం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, సెప్టెంబర్ 4 :** ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న మహమ్మద్ సలీం మెట్ పల్లి డివిజనల్ పంచాయితీ అధికారిగా నియమితులయ్యారు. గురువారం మహమ్మద్ సలీం నియమాక ఉత్తర్వులు అందుకున్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



**చురకలు విలేకరి, గొల్లపల్లి, సెప్టెంబర్ 4 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దట్నూరు గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య(50) అనే వ్యక్తి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని భార్య జక్కుల శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**చురకలు విలేకరి,కొడిమ్యాల,సెప్టెంబర్ 4 :** కొడిమ్యాల వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో అవకతవకలు జరిగాయని ఓ దినపత్రికలో ప్రచురించిన వార్త పూర్తిగా నిరాధారమైందని, ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేదిలేదని కొడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోడిమ్యాల వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో అవతకవకలు జరిగిన ఆధారాలుంటే తమ దృష్టికి తీసుకరావాలని కోరారు. ఆరోపణలు చేస్తున్న సదరు వ్యక్తి కొడిమ్యాల వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో ఎల్టీ లోన్ తీసుకొని తిరిగి చెల్లించడం లేదని,లోన్ చెల్లించాలని నోటీసులు జారీ చేస్తే కక్ష సాధింపుగా అవాస్తవాలు ప్రచురించారని,పిలిచి అడిగితే వాస్తవాలు దాటవేస్తూ, అతని వద్ద ఉన్న ఆధారాలు చూపించాలని కోరగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు అభిషేక్, శంకరయ్య, రమేష్, శ్రీను, ఆనందం, గంగయ్య పాల్గొన్నారు.

## రాగి జావా పంపిణీని ప్రారంభించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి,ధర్మపురి,సెప్టెంబర్ 4 :** ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం “బెల్లంతో కూడిన రాగి జావా” ఉదయపు పోషణ కార్యక్రమాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్, తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16.2 లక్షల మంది విద్యార్థులకు రాగి జావా అందజేస్తుండగా, ఇందులో 40 శాతం ఖర్చును ప్రభుత్వం, 60 శాతం ట్రస్ట్ భరిస్తోందని జగిత్యాల జిల్లాలోనే 50 వేల మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నారన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రాగి జావా ఎంతో మేలు చేస్తుంది. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఈ రాగి జావాను అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.అనంతరం వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, జిల్లా విద్యాధికారి కే.రాము, తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, మండల విద్యాధికారి సీతాలక్ష్మి, అన్నపూర్ణ ట్రస్ట్ ప్రతినిధులు పీవీఆర్కె శాస్త్రి,నరేష్ మహదేవ్,కొమురయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొదటి ప ఏజీ తరువాయి...**నిర్వహించాలన్నారు. రోగి లక్షణాలు రికార్డు చేయాలని, ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జగిత్యాల రూరల్ మండల తహసిల్దార్ అధికారులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో

# ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...** మార్గదర్శకాలను పాటిస్తూ వారు బోధించినటువంటి విషయాలను అమలు పరచడంతో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. భారతదేశ అత్యున్నత పురస్కారమైనటువంటి భారతరత్న పొందినటువంటి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఉపాధ్యాయుడు సమాజ నిర్మాణానికి నిరంతరం శ్రమిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసి చరిత్రలో నిలవాలని వారు కోరారు. వేడుకల సందర్భంగా పలు ఉపాధ్యాయులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదింపచేసాయి. ప్రధానంగా ఉపాధ్యాయులు చేసినటువంటి ఉపాధ్యాయుడా- జీవితానికి మార్గదర్శకుడా నాటిక మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో వివిధ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెస్తూ విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా పయనిస్తున్నటువంటి ఉపాధ్యాయులు అందరికీ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 4:** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా ప్రబంధకారిణి అధ్యక్షులు డా. వేముల రవికిరణ్, పాఠశాల కోశాధికారి నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. దీని వలన వారికి ఉపాధ్యాయ వృత్తి పట్ల బాధ్యత, కర్తవ్యాలపై అవగాహన కలిగిందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయ వృత్తి ఇతర వృత్తుల కంటే గొప్పదని విద్యార్థులు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డా. రవి మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఉపాధ్యాయులకు లభించే ప్రత్యేక గౌరవమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాఠాలను ఆచరణలో పెట్టి, సంస్కృతి-సాంప్రదాయాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. శిశు మందిరం కమిటీ సభ్యులు, సమితి ప్రతినిధులు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు

# గణేష్ మండపాలకు నగదు బియ్యం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 4 :** కమాన్ పూర్ మండలంలో నెలకొల్పిన గణపతి మండపాలకు సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ సభ్యులు విరాళాలు అందజేశారు. దాసరి పల్లె 2000న్యూ అంబేద్కర్ నగర్ - 2000 పిల్లి పల్లె - 1564సుభాష్ నగర్ - 1564యాదవ నగర్ - 1564 హనుమాన్ నగర్ - 1564 ఓల్డ్ ఎస్సీ కాలనీ - 1564 హనుమాన్ టెంపుల్ - 1564 ప్రగతి నగర్ - 1200 బాపూజీ నగర్ - 5564 కేశవ నగర్ - 3000 అంబేద్కర్ నగర్ హాస్టల్ రోడ్ - 1564 గోకుల్ నగర్ - 3000 బాపూజీ నగర్ (మాతృ శ్రీ వీధి) - 2000 కిష్టం పల్లె - 50 కిలోల రైస్ బ్యాగ్ నాగారం - 25 కిలోల రైస్ %డ% సరుకులు 2564కిష్టం పల్లె - 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు పాల్గొని ఆయా గణేష్ మండపాల ఇన్చార్జిలకు నగదు మరియు బియ్యాన్ని అందజేశారు.

# కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి : జి.ఎంలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 4.:** కోల్ ఇండియా స్థాయి లో రాణించి సింగరేణి కీర్తి పతకాన్ని ఎగురవేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. వర్క్ పిపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా 2025-26 వార్షిక క్రీడా పోటీలు గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు చెస్, క్యారమ్ పోటీలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించి, వార్షిక క్రీడల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా క్రీడా నిర్వహణకు పెద్దపీట వేస్తూ ఎన్నో వసతులు కల్పిస్తుందని, క్రీడాకారులు ఉత్తమ నైపుణ్యంతో క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని కోల్ ఇండియా పోటీలలో సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. అనంతరం అన్ని క్రీడల కెప్టెన్ లను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఆధికారుల సంఘం ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, ఎస్వోటుజిఎం యం. రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, పాల్గొన్నారు.

# నెట్వర్క్ వ్యాపారం ద్వారానే ఆర్థిక భవిష్యత్

**-ఏడిఎంఎస్ బైక్ అవగాహనా సధస్సులో ప్రతినిధులు బాలకృష్ణ, సతీష్**



జగిత్యాల : నెట్ వర్క్ వ్యాపారం ద్వారానే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుని ఆర్థికంగా ఎదగవచ్చని ఏడిఎంఎస్ ఎలక్ట్రిక్ బైక్స్ కంపనీ హౌస్ ఫండ్ అచీవర్ మేకల బాలకృష్ణ, హెూండా సిటీ కార్ అచీవర్ పసర్తి సతీష్ లు అన్నారు.గురువారం జగిత్యాలలో జరిగిన అవగాహనా సధస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఏడిఎంఎస్ ఎలక్ట్రిక్ బైక్ ల ద్వారా కాలుష్యం ఉండదని,పర్యావరణ పరిరక్షణకు కంపెనీ దోహదపడు తుందన్నారు.కంపెనీ అవగాహనా సధస్సుకు పెద్ద ఎత్తున మహిళలతో పాటు బుకింగ్ చేసుకున్న వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా బాలకృష్ణ,సతీష్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంపెనీలో బుకింగ్ చేసు కోవడంతోనే ముగించకుండా బిజినెస్ లో రాణిచాలంటే డ్రెస్కోడ్ మెయింటేన్ చేయాలనీ,అలాగే బిజినెస్ కు పనికి వచ్చే వ్యక్తుల ఎంపిక,సమయపాలన వంటి విషయాలు ఎంతో అవసర మన్నారు.బిజినెస్లో సక్సెస్ కావాలంటే చక్కటి ప్లానింగ్ ముఖ్యమన్నారు.ఈ కంపెనీలో బుకింగ్ చేసుకున్న వ్యక్తులు వారి అప్లైనర్ల సలహాలు, సూచనలు పాటిస్తూ, మంచి టైమ్ తో ఒక ఏడాది పాటు పనిచేస్తే జీవితంలో ఆర్థికంగా స్థిరపడవచ్చని పేర్కొన్నారు.మన కంపెనీలో ఐడి పొందిన వారు ఎవరినై నా కంపెనీలో ఎవరినైనా బుకింగ్ చేసుకునే విషయంలో తొందరపాటు నిర్ణయాలు కాకుండా అలోచించి బిజినెస్కు పనికి వచ్చే వారిని తీసు కుంటే టీమ్ పెరిగి రోజు వారి ఆధాయం వేలల్లో పొందవచ్చని చెప్పారు.నీతి, నిజాయితీకి మారు పేరుగా ఉన్న మన ఏడిఎంఎస్ నెట్ వర్క్ కంపెనీలో నిబద్ధతతో పనిచేసి కోటీశ్వరులుగా ఎదగవచ్చాను. సమాజంలో డబ్బు లేకుంటే విలువ లేదని చెబుతూ మంచి విలువలున్న, ఎంత పనిచేస్తే అంతా ఆదాయం పొందే అవకాశం ఉన్న ఈ కంపెనీలో పనిచేసి జీవితాలను మార్చుకోవచ్చని బాలకృష్ణ, సతీష్ లు వివరించారు.డిగ్రీ,పీజీ, బీటేక్ తదితర పెద్ద చదువులు చదివిన వారికి ఉద్యోగాలు దొరికే పరిస్థితి లేదని, ప్రయివేట్ సెక్టర్లలో రోజంతా పని చేస్తూ చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా నిరుద్యోగులు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుని నెట్ వర్క్ బిజినెస్ అయినటువంటి ఏడిఎంఎస్లో బుకింగు చేసుకుని బంగారు భవిష్యత్కు బాటలు వేసుకోవాలని సూచించారు.మనం ఉన్నన్ని రోజుల్లో మన రక్త సంబంధి కులకు జీవితంలో గుర్తిండి పోయే పనులు కావచ్చు,స్థిరాస్థులు, డబ్బు సంపాదించి సమాజంలో గౌరవ ప్రదమైన లైఫ్ ఎంజాయ్ చేయాలంటే ఒక్క ఏడిఎంఎస్ నెట్ వర్క్ బిజినెస్ ద్వారానే సాధ్యమవుతుందని బాలకృష్ణ, సతీష్ లు చెప్పారు.టీవీ, తాయిలాండ్,దుబాయ్ అచీవర్లను ప్రతినిధులు సన్మానించారు. సమావేశంలో శైలజా రెడ్డి, శైలజ, శేఖర్, రాజేష్,రాకేష్, రామ్ చరణ్, మౌనిక, కళావతి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాధులు

**-సాంస్కృతిక కార్యక్రమాలు డప్పు చప్పులు వివిధ రూపాలలో కొలువుదీరిన గణనాథులకు ఆడంబరంగా నిర్వహించిన శోభయాత్ర**

**-ఉత్సాహంగా నృత్యాలు చేసిన మహిళలు, చిన్నారులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (04) :** గణేష్ నవరాత్రి ఉత్సవల సందర్భంగా 9 రోజులు తిరోక్క సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ గ్రామాన గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగగా గురువారం సాంప్రదాయబద్ధంగా శోభయాత్రతో గంగమ్మ ఓడికి గణనాథులు చేరాయి.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా,యమాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్తిపూర్, మూలరాంపూర్ ,ఎర్దండి, కోమటి కొండాపూర్,వర్షకోండ,కోజన్ కొత్తూరు, కేశపూర్, ఇబ్రహీంపట్నం, డబ్బ, అమ్మకపేట్, ఎర్రపూర్ గ్రామాలలో దాదాపు 20 గణపతులను యువజన సంఘులు,కుల సంఘ లు,చిన్నరులు ఎర్పాటు చేయగా గణేష్ మండప నిర్వాహకులు వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను ప్రత్యేక వాహనాల ద్వారా చక్కటి అలంకరణను చేసి సాంప్రదాయ వస్త్రాలను ధరించి భజన పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలు చిన్నారుల కోలాట నృత్యాల మధ్య శుభ యాత్ర నిర్వహించి సమీపంలోని చెరువుల, కుంటలతో పాటు అందుబాటులో ఉన్న గోదావరి నది తీరాలలో గణనాథులను నిమజ్జనం చేశారు.మరి కోన్ని గ్రామలలో 11 రోజులలో నిమజ్జనం చేయ్యన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు అప్రమత్త చర్యలు చేపట్టి నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువజన సంఘాలు గ్రామస్తులు నాయకులు తదితరు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్రాల సుధాకర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 04 :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పట్టణానికి చెందిన గుర్రాల సుధాకర్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకున్నారు. మల్లాపూర్ మండలం ఫ్యాక్టరీ చిట్టాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుర్రాల సుధాకర్ కు మండల వనరుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. దామోదర్ రెడ్డి సన్మానించి అవార్డును అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్ అవార్డును అందుకోవడం పట్ల మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1992, 1993 పదవతరగతి విద్యార్థులు అభినందనలు, శు భాకాంక్షలు తెలుపుతూ. సంబరాలు జరుపుకున్నారు.

## వెండి వినాయక విగ్రహం అందజేత



**చురకలు విలేకరి,మెట్పల్లి, సెప్టెంబర్ 4 :** మెట్పల్లి పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వినా యక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వెండి విగ్రహాన్ని స్థానికంగా జాతి రత్నాలుగా పిలవడే స్వర్ణకార వ్యాపా రస్తులు వెండి వినాయక విగ్రహాన్ని స్వర్ణకార సంఘానికి గురువారం అందజేశారు.ఈ కార్య క్రమంలో జాతిరత్న వ్యాపారస్తుల సభ్యులైన నాంపల్లి ఆంజనేయులు, ఇల్లెందుల రమేష్, వంగల మహేష్, మండలోజు రాజేందర్, బెజ్జారపు రాధాకృష్ణ,దోనోజు వెంకటేష్, ఇల్లెందుల రామానుజం, మంగళ మహేందర్, మంగళ మారుతి,ఎగ్యారపు శ్రీనివాస్, ఆకోజి శ్రీధర్, ఇల్లెందుల ఉదయ్, బెజ్జారపు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి 51 ప్రసాదాలతో నైవేద్యం



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి,సెప్టెంబర్ 04 :** పట్టణంలోని టీచర్స్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక మండపం లో వినాయకుడికి 51 ప్రసాదాలతో భక్తులు నైవేద్యం సమర్పించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి.సాయంకాల వేళ గణపయ్యకు నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక కార్యనిర్వహణ కమిటి సభ్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## గోదుర్లో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల పూజలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ గ్రామంలో రాయల్ రజక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం దగ్గర జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుమాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరము అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు.మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు ,మెట్టుపల్లి మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, వీడిసి అధ్యక్షులు ఎడపల్లి వెంకటస్వామి,మాజీ ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎడపల్లి శ్రీనివాస్ ,కథలు నర్సయ్య, రాయల్ రజక యూత్ సభ్యులు ఎడపల్లి నగేష్, ఓరుగంటి మహిపాల్ ,ఎడపల్లి నవీన్, హరి పెల్లి నితిన్ ఆరేళ్లి అరుణ్, ఎడపల్లి శ్రీనివాస్, ఆరెల్లి గంగాధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు గండ్ర రంగారావు మృతి తీరని లోటు

**-అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి అడ్లూరి, మాజీ మంత్రి కొప్పుల.ప్రముఖుల సంతాపం**





**చురకలు విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 04 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పరావుపేట కు చెందిన సీనియర్ నాయకుడు గంద్ర రంగారావు మంగళవారం హైదరాబాద్ లో గుండెపోటు తో మృతి చెందగా గురువారం స్వగ్రామం కప్పరావుపేట లో అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్, రంగారావు పార్తివదేహం వద్ద నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొని తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అంత్యక్రియల కు హాజరై పార్తివదేహం వద్ద నివాళులర్పించారు. మండల ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వివిధసమస్యల పరిష్కారానికి కృషిచేసిన ఆయన మృతి తీరని లోటని పలువురు ప్రము ఖులు పేర్కొన్నారు.చెల్మెడ లక్ష్మి నరసింహారావు. పొనుగోటి శ్రీని వాసరావు, గంగుల అశోక్,పొను గోటి రంగారావు,గంద్ర సంపత్ రావు, పొనుగోటి రామ్మోహన్ రావు,మండల ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, బంధువులు, మండల ప్రజలు పెద్దఎత్తున అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.

# రైతన్నలకు... వరం నానో యూరియా

**-వ్యవసాయ విస్తరణ అధికారి ప్రొద్దుటూరి సతీష్**
**-సిరిసపల్లిలో.. నానో యూరియా పై రైతులకు అవగాహన**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 4 :** నానో యూరియా రైతులకు వరమని, ఆధునిక సాంకేతిక అద్భుతమని హుజురాబాద్ మండలం సిరిసపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి ప్రొద్దుటూరి సతీష్ అన్నారు. హుజురాబాద్ మండలం సిరిసపల్లి సిర్సపల్లి లో మాజీ మార్కెట్ చెర్మన్ పోల్సాని రామారావు ఫర్టిలైజర్ షాపులో గురువారం రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రొద్దుటూరి సతీష్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. నానో యూరియా ద్రవ రూపంలో ఉండే ఎరువని చాలా తక్కువ మోతాదులో ఉపయోగించినప్పటికీ మొక్కలకు అవసరమైన పోషకాలను అందిస్తుందని తెలిపారు. సాంప్రదాయ యూరియా (గ్రాన్యులర్ యూరియా)తో పోలిస్తే నానో యూరియాకు అనేక లాభాలున్నాయని, నానో యూరియాను ఆకులపై పిచికారీ చేయడం వల్ల, మొక్కలు పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహిస్తాయని, పంట దిగుబడి 8% వరకు పెరుగుతుందని వివరించారు. సాంప్రదాయ యూరియాలో దాదాపు 30-50% నత్రజని నేలలోంచి ఆవిరైపోతుందని, నానో యూరియాలో ఈ నష్టం చాలా తక్కువగా ఉంటుందని, ఇది నేరుగా మొక్కల ఆకుల ద్వారా తీసుకోబడుతుందన్నారు. తక్కువ మొత్తంలో యూరియా వాడటం వల్ల భూగర్భ జలాల్లోకి నత్రజని చేరడం తగ్గుతుందని, తద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారిస్తుందని అన్నారు. నానో యూరియా తక్కువ పరిమాణంలో ఉపయోగిస్తున్నందున రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయని, తక్కువ ఎరువును వాడటం వల్ల రైతులకు డబ్బు ఆదా అవుతుందని.. ఇకపై రైతులు నానో యూరియాను ఉపయోగించాలని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని కోరారు. నానో ఏరియా పై ఎలాంటి అనుమానాలు రైతులకు అవసరం లేదని మామూలు యూరియా కంటే ఇది అద్భుతంగా పనిచేస్తుందని వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ రైతులకు తెలిపారు.

## బండలింగంపల్లి బ్రిడ్జి వద్ద తెగిన

# అప్రోచ్ రోడ్డును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ బండలింగంపల్లి గ్రామాల మధ్య తెగిపోయిన అప్రోచ్ రోడ్డును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహించిన వరద ప్రవాహంతో ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ బండలింగంపల్లి గ్రామాల మధ్య మానేరు బ్రిడ్జి సమీపంలోని అప్రోచ్ రోడ్డు తెగిపోయింది. అట్టి రోడ్డులో రాకపోకలను నిలిపి వేసిన పరిస్థితి తలెత్తడంతో అట్టి రోడ్డు పరిస్థితిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అట్టి రోడ్డు మరమ్మతుపనులు వెంటనే చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టి ఆ మార్గంలో రహదారి సౌకర్యం పునరుద్ధరించే పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకటేశ్వర్లు , ఏఎం సి చైర్మన్ షేక్ సాబేరా బేగం , తహసిల్దార్ సుజాత ఎంపీడీవో సత్తయ్య, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గౌస్‌బాయి, పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు, నాయకులు వంగ గిరిదర్ రెడ్డి, వంగ మల్లారెడ్డి బండారి బాల్ రెడ్డి, గొల్లపల్లి మల్లేశం మహబూబ్ ,పందిర్ల శ్రీనివాస్ గౌడ్, రొడ్డ రాం చంద్రం, షకీల్ బాలరాజు రమేష్‌గౌడ్ బాలుచందర్ యాదవ్ శ్రీకాంత్ రెడ్డి, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వున్నారు.



# పోలీస్‌శాఖలో కానిస్టేబుల్‌లకు ప్రమోషన్లు ఇవ్వండి

**-తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్

**చురకలు విలేఖరి, హుజురాబాద్, సెప్టెంబర్, 04 :** రాష్ట్రంలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుల్ లకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పోలీస్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఐజి సిపి లకు తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సంఘం పక్షాన వినతి పత్రాలు పంపించడం జరిగింది అని తెలియజేస్తూ దాదాపు 25 సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా చాలామంది పోలీస్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ రాక మానసికంగా కుమ్ములిపోతున్నారు కనుక వారిని దృష్టిలో ఉంచుకొని వెంటనే అలాంటి కానిస్టేబుల్ లకు సంబంధించిన వారిని వారి యొక్క సీనియార్టీని రోస్టర్ ప్రకారము వారిని గుర్తించి అలాంటి వారిని జిల్లాల వారీగా పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ లకు వెంటనే హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్లు వచ్చినట్లు చొరవ తీసుకోవాలని మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ప్రమోషన్లు కొన్ని కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలకు బదిలీ చేసిన వారి అందరికీ ప్రమోషన్లు రావడం జరిగింది అదే జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్లు రాక చాలామంది తనలో తను ఇంకెప్పుడు ప్రమోషన్లు వస్తాయి అని ఎదురుచూస్తున్న ఇలాంటి కానిస్టేబుల్ లకు కూడా వెంటనే ప్రమోషన్లు వచ్చినట్లు పై స్థాయి అధికారులు చొరవ తీసుకొని వారు రిటైర్మెంట్ అయ్యేవరకు హెడ్ కానిస్టేబుల్ లేక ఏఎస్ఐ మరియు ఎస్సై వరకైనా 37 సంవత్సరాల సర్వీస్ లో ఆ స్థాయికి ఎదగాలని చాలామంది పోలీస్ కానిస్టేబుల్ ఎదురుచూస్తున్నారు కావున అలాంటి కానిస్టేబుల్ లకు ప్రమోషన్ లో బాగా చాలామంది మానసికంగా కుమిలిపోతున్నారు కనుక వారి అందరికీ న్యాయం చేయాలని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హోం శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఐజి సిపి లకు తను పంపించిన వినతి పత్రంలో మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు

## ప్రభుత్వ పాఠశాలలో ఎంపీ నిధులతో బోర్ పాయింట్ ప్రారంభం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని నూతనంగా నిర్మించబడ్డ ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణం పూర్తయి రెండు సంవత్సరాలు అవుతున్న నీటి కొరత వల్ల ప్రారంభించడానికి నోచుకోకపోవడం.. కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకుపోగా వెంటనే ఎంపీ నిధులతో రెండు లక్షల రూపాయలతో బోర్ పాయింట్ మంజూరు చేయడం జరిగింది. మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నంది నరేష్ కొండాపురం సత్యం రెడ్డి వంగ బాపురెడ్డి పిట్ల శ్రీశైలం నిమ్మల సత్యం ముత్యాల రమేష్ రెడ్డి లింగమాగారి భాస్కర్ మారవేణి రంజిత్ కుమార్ మాలోత్ కిరణ్ నాయక్ కానమనేని వినయ్ రెడ్డి వరుస రాకేష్ లంబ శేఖర్ ముత్యంపేట వెంకట్ రెడ్డి మండల విద్యాధికారి కృష్ణ గారు సార్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కార్యకర్తలు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## నేడు మీలాదున్నబి సందర్భంగా అసారే ముబారక్ సందర్శన





**కరీంనగర్ సెప్టెంబర్ 4 :** నగరం లోని పాసాహబ్ మొహళ్ల లోని సయ్యద్ షా కమాలోద్దీన్ ఖాద్రి, సయ్యద్ షా హాశీరోద్దీన్ ఖాద్రి నివాసంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం మీలాదున్నబి సందర్భంగా శుక్రవారం ఉదయం ఫజర్ నమాజ్ తర్వాత అసారే ముబారక్ సందర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హాఫీజ్ ఖాజా బాబా ఖాద్రి తెలిపారు. ఈ అసారే ముబారక్ కార్యక్రమం ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా కొనసాగుతుందన్నారు. ప్రపంచంలోనే వివిధ ప్రాంతాల నుంచి అసారే ముబారక్ కు సంబంధించి సేకరించినట్లు తెలిపారు.

## కోర్కల్‌లో ఉచిత వైద్య శిభిరం



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 04 :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, ఆధ్వర్యంలో గురువారం వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 140 మందికి ఆసుపత్రి వైద్యులు ప్రవీణ్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ECG పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ....కోర్కల్ గ్రామ ప్రజలకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. రాజు, కొమురయ్య, ఎల్లయ్య గౌడ్, నాసర్, మరియు ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోటకర్ణాకర్, శ్రీకాంత్, సంజీవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియాను అందించాలి

**-బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 04 :** వీర్నపల్లి మండలం లోని మారుమూల అటవీ గ్రామాల రైతులకు సరిపడా యూరియాను అందించాలని బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ గర్జనపల్లిలో ఏర్పాటు చేసినా విలేకరుల సమావేశం లో మాట్లాడారు.ప్రశాంత్ మాట్లాడుతూ వీర్నపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు సరిపడా యూరియాను రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.అటవీ గ్రామాలకు సరైన రవాణా వ్యవస్థ లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేవలం ఒక రైతుకు ఒక్కొక్క యూరియా బస్తా ఇవ్వడం మూలంగా పంటకు సరిపోతలే దాని వాపోయారు.అసలే కాలం సరిగ్గా కాక ఇబ్బంది పడుతున్న తరుణంలో వరుణుడు కరుణిస్తే యూరియాను అందించక ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని అన్నారు.పొట్టకొచ్చిన పంట నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం యూరియా విషయంలో కాలయాపన చేయడం సరికాదు అని అన్నారు. మా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ప్రగల్భాలు పలికే పాలక ప్రభుత్వాలు రైతుల్ని ఆదుకోకపోతే దిగిపోవాలని హెచ్చరించారు. యూరియా సరఫరా కోసం గోదాముల నిర్మాణం చేపట్టి రైతు ప్రభుత్వం అనిపిచ్చుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ సిరిసిల్ల నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, జుట్టు సురేష్, గుడిసె భూమరాజు, ఆరేళ్ల నర్సయ్య, లంక నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అంటే మాకు ఎంతో గౌరవం

**-ఫ్లెక్సీ ఏర్పాటుతో రాజేంద్రరావుకు ఎలాంటి సంబంధం లేదు**

**-తెలంగాణ చౌక్‌లో రాజేంద్రరావు ఫ్లెక్సీకి పాలాభిషేకం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 04 :**

మచ్చలేని నేత.. ఇతరులకు సహాయం చేసే గుణమున్న నాయకుడు.. నిత్యం ప్రజాసేవయే పరమావధిగా ముందుకు సాగుతున్న మహనీయుడు.. దళితుల ఆత్మబంధువు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అని ఆయన అభిమానులు పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే జగపతిరావు కు దళితులు అంటే ఎనలేని ఆత్మీయత అనుబంధం ఉండేదనీ,ఆ అనుబంధాన్ని వారి కుమారుడు రాజేందర్‌రావు కొనసాగి స్తున్నారని తెలిపారు.గురువారం కరీంనగర్ తెలంగాణ చౌక్ లో వెలిచాల రాజేంద్రరావు ఫ్లెక్సీకి వెలిచాల రాజేందర్‌రావు అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకొని పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్‌రావు అభిమానులు మాట్లాడు తూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగరంలోని టవర్ సర్కిల్, గాంధీ రోడ్ లో వెలిచాల రాజేంద్రరావు యువసేన పేరిట ఫ్లెక్సీ ఏర్పాటు చేశామని తెలిపారు.ఆ ఫ్లెక్సీతో రాజేంద్రరావుకు ఎలాంటి సంబంధం లేదనీ,అది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీ కాదని స్పష్టం చేశారు. ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంలో రాజేంద్రరావు ప్రమేయం ఏమీ లేదని పేర్కొన్నారు.ఇందులో డిసిసి అధ్యక్షుడు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటో పెట్టలేదనీ, కొంతమంది కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత సామాజిక వర్గం వారు ధర్నా చేయడం సరైంది కాదని పేర్కొన్నారు.ఈ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని,తాము కూడా దళితుల మేనని,వెలిచాల రాజేంద్రరావు గారి తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు అంటే మాకు చాలా అభిమానం అని తెలిపారు.కారా?నా గడ్డ దళితుల అడ్డ ఉండేదనీ.. నాడు జగపతిరావు దళితులతో ఎంతో ఆత్మీయత అనుబంధం కొనసాగించారని గుర్తు చేశారు. జగపతిరావు దళితుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారనీ, వారు జీవించి ఉన్నంతకాలం దళితుల పక్షపాతిగా వ్యవహరించారని చెప్పారు. వెలిచాల రాజేంద్రరావు ఇంటికి నిత్యం అనేకమంది దళితులు వెళ్తుంటారని వారితో కలిసి రాజేంద్రరావు సమానం గా భోజనం చేస్తారని స్పష్టం చేశారు. చాలా గౌరవించి మాట్లాడతారనీ, అలాంటి వ్యక్తిపై దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు.దళితులంటే రాజేంద్రరావుకు ఎంతో గౌరవమనీ, ఆత్మీయత చూపి స్తారని అలాంటి వ్యక్తిపై లేనిపోని ఆరోపణలు. దళిత ద్రోహి అంటూ ప్రచారం చేయడం నీచ చర్య అని ఆరోపించారు.దయ గుణం కలిగిన నేత..పేదలకు సహాయం చేసే మనస్తత్వం కలిగిన మచ్చలేని రాజేందర్ రావుపై ఆరోపణలు చేయడం తమకు బాధ కలిగించిందన్నారు. దళితులందర్నీ ఇంటికి తీసుకెళ్ళి వారితో కలిసి నిత్యం మమేకమై భోజనం చేసే నేత రాజేందర్ రావు అని పేర్కొన్నారు.ఈ ఫ్లెక్సీ ఏర్పాటుతో రాజేంద్రరావుకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అనవసరంగా రాజేంద్రరావును బదనం చేయవద్దని రాజేంద్ర రావు అభి మానులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెలిచాల రాజేంద్రరావు యువసేన జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, రాజేందర్ రావు అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 11నుంచి రాజస్థాన్ జోధ్‌పూర్‌లో...ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

**-దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులకు ఆహ్వానం**



**చురకలు ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబర్ 04 :** జర్నలిస్టుల ఉద్యమం లో 75ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈనెల 11,12,13 తేదీలలో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు.సూర్య నగరంగా ప్రసిద్ధి గాంచిన జోధ్‌పూర్ నగరంలో తొలి సారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతా రని వారు గురువారం మీడియాకు వెల్లడించారు.జోధ్‌పూర్‌లోని మహేశ్వరి భవన్(ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్)లో 11వ తేదీన రాజస్థాన్ కళాబృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావే శాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు,ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొం టారని తెలిపారు.ఈ సమావేశాల్లో భాగంగా"డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం-తీవ్రమైన ఆందోళన", "జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు,ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారని వారు వివరించారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు,కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు,జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని,ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదిక లు సమర్పిస్తారనిచెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం,సమస్యలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల సమస్య తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి 25 మంది ప్రతినిధులు ఈనెల 9న బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.

# తహసీల్దార్‌ను కలిసిన బొంతుపల్లి వాసులు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 04 :** వీణవంక కు బదిలీపై వచ్చిన జోగినిపల్లి అనుపమ రావును మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, పలువురు గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా గ్రామంలోని భూసమస్యలు భూభారతీలో వచ్చిన దరఖాస్తులపై త్వరిత గతంగా నిర్ణయాలు తీసుకుంటూ రైతులపట్ల సానుకుల నిర్ణయాలు తీసుకోవాలని తహసీల్దార్‌ని కోరారు.ఈ కార్యక్రమంలో లమాజీ ఉపసర్పంచ్ బావు రాయమల్లు, ఎండీ సలీం,పొన్నాల లక్సమణ్,బావు నాగయ్య తదితరులు ఉన్నారు.

# అన్నదానం ప్రారంభించిన కలెక్టర్

**-ఉద్యోగులు, సిబ్బందికి వడ్డించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 04 :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు.అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి,డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం,డీఏఓ అఫ్జల్ బేగం,జిల్లా ఉద్యానవన అధికారి లత,కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం రెడ్డి,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వెలిచాల రాజేందర్‌రావు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 4 :** కరీంనగర్‌లోని సుభాష్ నగర్ ఆదర్శనగర్ లో గురువారం శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాజేందర్ రావు స్వయంగా ప్రారంభించి భక్తులు మహిళలు ప్రజలకు భోజనాన్ని వడ్డించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేందర్ రావుకు మాజీ కార్పొరేటర్ ఆర్ష కిరణ్మయి మల్లేశం, శివ గణేష్ యూత్ కమిటీ సభ్యులు స్థానికులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ వినాయక నవరాత్రోత్సవాలు కరీంనగర్లో అంగరంగ వైభవంగా సాగుతున్నాయనీ, ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుందని పేర్కొన్నారు. ప్రజలంతా గణనాథుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో విలసిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాజేందర్ రావు పేర్కొన్నారు. భక్తులు ఆ దిశగా ముందుకెళ్తూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గణనాథుని ఆశీస్సుల వల్ల కరీంనగర్ మరింత అభివృద్ధి చెందాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ష కిరణ్ మై, మల్లేశం నాయకులు బట్టు వినోదు, అనంతల రమేష్, శివ గణేష్ యూత్ సభ్యులు నిర్వాహకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 4 :** జగిత్యాల జిల్లా కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ జన్మదిన వేడుకల ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఎల్ రమణ క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు.శ్రీ వాల్మీకి ఆవాసంలో పిల్లలకు ఒక్క రోజు భోజన నిర్వహణ ఖర్చులు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం 7వ వార్డు గౌతమీనగర్లో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసి,7వ వార్డు ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ఉపాధ్యక్షులు వాళ్ళేం మల్లేశం, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, తాజా మాజీ కౌన్సిలర్లు అవారి శివకేసరి బాబు, దేవేందర్ నాయక్ రాథోడ్,ప్యాక్ చైర్మన్ అయిల్నేని సాగర్ రావు,అల్లాల దామోదర్‌రావు,వొళ్ళాల గంగాధర్, దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము,వనమాల నిరంజన్, గడ్డం లక్ష్మీపతి, నవ్వోత్ రవీందర్, బుర్ర శ్రీధర్ గౌడ్, చెని తిరుపతి, గంగిపల్లి వేణుమాధవ్, కొట్టిన గంగిపల్లి శేఖర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, మైనారిటీ నాయకులు ఆసిఫ్, ఎత్తేమాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు తిండి కరువాయే...కొడుకులకు పోషణ బరువాయే..

**-కష్టాల్లో తల్లిదండ్రులు**
**కనికరం లేని కొడుకులు**
**-ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన**
**వృద్ధ దంపతులు**




**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 4 :** జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలో గల పోచమ్మ వాడ కు చెందిన బాలె లక్ష్మి బాయ్, గంగాధర్ దంపతుల కొడుకులు పోషణ భాధ్యత పట్టించుకోవడం లేదని జగిత్యాల ఆర్డీనోకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఆర్డీనో వృద్ధ దంపతులకు సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ అండ్ వెల్ఫేర్ చట్ట రీత్యా ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూస్తామని,తల్లిదండ్రులను పట్టించుకోని వారి పిల్లలు ఎంతో మంది జైలు పాలయ్యారని,కౌన్సెలింగ్ తరువాత వారి వారసులు వారి తప్పులను తెలుసుకొని తల్లిదండ్రులను బాధ్యతాయుతంగా చూసుకుంటున్న వారసులు ఎందరో ఉన్నారని తెలిసారు. వృద్ధ దంపతుల వెంట జగిత్యాల మానవ హక్కుల సంస్థ ప్రతినిధి ఖాజా నయీముద్దీన్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# గురువు కృషి వెలకట్టలేనిది



**చురకలు విలేకరి, మెట్ పల్లి, సెప్టెంబర్ 4 :** గురువుల కృషి వెలకట్టలేనిదని,మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని సరస్వతి శిశుమందిర్ అధ్యక్షులు బిజ్జరపు మురళి పేర్కొన్నారు. సెప్టెంబర్5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ లో గురువారం ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్ పల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు బిజ్జారపు నవీన్ హాజరయి, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదని,అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటు న్నామని అన్నారు.శిశుమందిర్ గౌరవ అధ్యక్షులు పోహార్ తుక్కారాం మాట్లాడుతూ సమాజంలో గురువుకు ఉన్న స్థానం చాలా గొప్పదని,'గు' అంటే చీకటి,'రు' అంటే పోగొట్టేది అని అర్థం అన్నారు.మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ఆచార్య వేషధారణలో విద్యార్థులు పాఠాలు బోధించారు.అలాగే మాతాజి(ఉపాధ్యాయిని)లను,విద్యార్థినీ విద్యార్థులు సత్కరించి,బహుమతులు అందచేశారు.ఈకార్యక్రమంలో సరస్వతి శిశుమందిర్ కార్యదర్శి గాజంగి రామకృష్ణ, సహాయ కార్యదర్శి బచ్చు రవితేజ,మాతాజిలు లావణ్య,పూజిత, రష్మిత,మమత, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై పోలీసు కమిషనర్ సమీక్ష



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 4 :** హుజరాబాద్ పట్టణంలో శుక్రవారం జరిగే గణేశ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ సిపి గౌస్ అలాం గురువారం నిర్వహించారు. అనంతరం నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించారు.పట్టణంలో నిమజ్జనోత్స వాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సిపి కోరారు.సాయంత్రం 7:30 గంటల లోపే నిమజ్జనోత్సవాన్ని పూర్తి చేయాలని కోరారు. నిమజ్జనో త్సవం సందర్భంగా మద్యం దుకాణాల ను పూర్తిస్థాయిలో మూసివేయాలని సీజ్ చేయాలని ఆయన ఆదేశించారు. వీధులవారీగా గణేశ ప్రతిమలకు సమయానికేతయించాలని ఆ సమయం ప్రకారం ప్రతిమలను రూట్ మ్యాప్ ఆధారంగా తీసుకురావాలని సూచిం చారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందబస్తు ఏర్పాటు చేయాలని స్థానిక ఏసిపి సీఐలను ఆదేశించారు.కాకతీయ కెనాల్ వద్ద బరికేట్లు నిర్మించాలని ప్రజలను కాలువకు దూరంగా ఉంచాలని సూచించారు. విద్యుత్ అధికారులు వినాయక ప్రతిమల ఎత్తు ఆధారంగా ఎక్కడ విద్యుత్ తీగలు తగలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయా వీధుల్లో నిమజ్జన ర్యాలీలను పర్యవేక్షిం చాలని విద్యుత్ అధికారులకు సూచిం చారు.కాల్వ వద్ద ఈతగాళ్లను అందు బాటులో ఉంచాలని కోరారు. నిమజ్జన ఊరేగింపులో క్రమశిక్షణ పాటించేలా నిర్వాహకులకు సూచనలు చేయాలని సిపి సూచించినట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల జరిగిన విద్యుత్ షాక్ సంఘటనలను సిపి ఉదహరించి విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకునేలా ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్ జి, హుజురాబాద్ టౌన్సే కరుణాకర్ హుజరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఎలక్ట్రిసిటీ ఏఈ శ్రీనివాస్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ మెడికల్ ఆఫీసర్ జరీనా ఇరిగేషన్ ఏఈ కీర్తి పాల్గొన్నారు.

## 69వ ఎల్ఐసి వారోత్సవాల సందర్భంగా ప్రశంస పత్రం




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బ గ్రామంలో గత కొన్ని సవత్సరాల నుండి ఎల్ ఐ సి అడ్వజర్ గా పనిచేస్తున్నా దేశెట్టి జివన్ కు గత జనవరి 20-2025న ఎల్ఐసి ఆఫ్ ఇండియా తలపెట్టిన ఒకేరోజు దేశవ్యాప్తంగా 588107 పాలసీలు చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించిన ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఆరోజు పాలసీలలో పాల్గొన్న ఏజెంట్లందరికీ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ వారి ద్వారా సర్టిఫికెట్ తో దేశెట్టి జీవన్ ను వారోత్సవాలు ముగింపు సందర్భంగా మెట్ పల్లి బ్రాంచ్ లో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకట రామ శర్మ, రిటైర్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రకాష్ రాజ్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బాల నర్సయ్య చేతుల మీదుగా పత్రాలు అందుకున్నారు. కాగా పలువురు జీవన్ ను అభినందించారు.

## బహిరంగ ఇసుక వేలం

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 4 :** మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామ శివారులో గల వరద కాలువ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు 236 ట్రాక్టర్ ట్రిపుల సీజ్ చేసిన ఇసుక కు బహిరంగ వేలం వేస్తున్నట్లు మెట్ పల్లి తహసిల్దార్ నీత తెలిపారు.ఎ.డి మైనింగ్ జగిత్యాల వారి నివేదిక ప్రకారం ఈ నెల 9వ తేదీన వరద కాలువ వద్ద ఇసుకను వేలం వేస్తున్నట్లు తెలుపగా ఆసక్తి గల వారు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గం వరకు రూ.10000 ధరావత్తు సొమ్ము తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తహసిల్దార్ నీత తెలిపారు.

## సింగపూర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు



**చురకలు విలేకరి,కొడిమ్యాల,సెప్టెంబర్ 4 :** సింగపూర్‌లో నివసిస్తున్న చీట్ల విక్రమ్ వారి సతీమణి ఉప, వినాయక నవరాత్రుల సందర్భంగా ఒక వారం రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఉత్సవాల ముగింపు సందర్భంగా, ఈరోజు సింగపూర్ లోని మన తెలంగాణ మిత్రులతో కలిసి ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమంలో చీట్ల విక్రమ్, చీట్ల విజయ్, చెత్తయ పెల్లి మహేష్,చల్ల కృష్ణ,ఐటీ విజయ్, మహేశ్,స్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.మన హిందూ సంప్రదాయాలకు గౌరవంచాటి చెబుతూ,భక్తిపూర్వకంగా సముద్రతీరం వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళహారతులు,భజనలు, నినాదాలతో ఉత్సాహంగా గణపతి బప్పా మోరియా అంటూ వినాయకుడిని నిమజ్జనం చేశారు.

## వినాయకుడికి అన్నపూజ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 4 :** మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం వినాయకుడికి అన్న పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మీ దంపతులు, పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు సంతోషిణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మహాజన నర్సింలు భూలక్ష్మి, దోంతుల రాజకుమార్ లక్ష్మీ, మాడిశెట్టి ప్రభాకర్ పద్మ, కోట గంగాధర్, కోట సుమన్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గొల్లపల్లి గణేష్‌కు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**

ధర్మపురి క్షేత్రానికి చెందిన బహుముఖ సేవా తత్పరుడు డాక్టర్ గొల్లపల్లి గణేష్ ను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. విద్యారంగంలో గణేష్ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందుకోనున్న సందర్భంగా పలువురు సాహితీవేత్తలు, విద్యావేత్తలు,సమాజ సేవకులు మిత్రులు హితులు, సన్నిహితులు ఆయనను అభినందించారు. ధర్మపురి క్షేత్రానికి చెందిన డాక్టర్ గొల్లపల్లి గణేష్ ప్రభుత్వ పాఠశాలలో, చైతన్య భారతి ప్రైవేటు పాఠశాలలో, ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలలో డిగ్రీ వరకు చదివారు. పట్టభద్రునిగా అత్యుత్తమ మార్కులు సాధించిన నేపథ్యంలో... 2003 సంవత్సరానికి కాకతీయ విశ్వ విద్యాలయం నుండి బంగారు పతకం పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం దూర విద్య ద్వారా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో స్నాతకోత్తర విద్య పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఉస్మానియా తెలుగు శాఖ నుండి



"అంతర్జాలంలో తెలుగు భాషా సాహిత్యాల అధ్యయనం " అనే అంశంపై పరిశోధన గావించిన కితనంలో డాక్టరేట్ ప్రదానం చేసారు. 2008 డియస్సీ ద్వారా తెలుగు భాషా పండితునిగా, ఉద్యోగంలో చేరి, బీర్పూర్ మండలం తాళ్ళ ధర్మారంలో పదోన్నతి ద్వారా పోస్టింగ్ పొంది,ప్రస్తుతం ధర్మపురి క్షేత్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉపాధ్యాయునిగా అందించిన సేవలకు 2021 సంవత్సరానికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.

**ఇక సామాజిక సేవా విషయానికి వస్తే...**

2016 సంవత్సరంలో పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించాలానే తపనతో ఉద్దేశ్యంతో విద్యార్థి దత్తత కార్యక్రమం చేపట్టారు. ధర్మపురి, బుగ్గారం, వెల్గటూర్, బీర్‌పూర్ మండలాల్లోని సుమారు 3000 మంది నిరుపేద విద్యార్థులకు ?20 లక్షల పైగా విలువ గల, సంవత్సరానికి సరిపడే స్టేషనరీ సామాగ్రి (బ్యాగు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్‌లు తదితర) అందించారు. 6 గురు విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కొరకు దాతల సహకారంతో ఆర్థిక తోడ్పాటు అందించారు. ముగ్గురు విద్యార్థులు బిటెక్ చదువుతుండగా, ఒక విద్యార్థిని బాసర ట్రిపుల్ ఐటిలో, మరో విద్యార్థిని కరీంనగర్ లో పాలిటెక్నిక్ విద్యను అభ్యసిస్తున్నారు. సన్నిహిత మిత్రులతో వుయ్ హెల్ప్ యు అనే సంస్థ 2012లో ఏర్పాటు చేసి, తద్వారా ఆరోగ్యం, విద్యకు సంబంధించిన అవసరాలు ఉన్న వారికి ఆర్థిక సహాయం, ఉన్నత చదువుల కొరకు తోడ్పాటు అందిస్తున్నారు. ఆర్థిక సాయం అందించారు. కరోనా కష్టకాలంలో దాతల సహకారంతో సుమారు 300 నిరుపేద కుటుంబాలకు ?1000 విలువ గలిగిన నిత్యావసర సామగ్రి కిట్ల పంపిణీ. ప్రజల అవసరార్థం " మూడు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ " మిషిన్ ల కొనుగోలు చేశారు. ధర్మపురిలో వరదలలో దెబ్బతిన్న సుమారు 380 కుటుంబాలకు దాతల సహకారంతో ?4 లక్షల విలువైన దుప్పట్లు, చాపల పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాలలో , విద్యా బోధనలో సాటిలేని మేటి గా గుర్తింపు పొందిన గొల్లపల్లి గణేష్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గ్రహిస్తున్న సందర్భంలో ధర్మపురి క్షేత్ర ఆబాల గోపాలం ఆయనను అభినందన వెల్లువలో ముంచెత్తింది.

# పోలీసుల ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

**చురకలు విలేకరి, కొడిమ్యాల, సెప్టెంబర్ 4 :** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడిమ్యాల, నాచుపల్లి, పూడూర్, చెప్యాల్, రామకిష్టాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల నిర్వాహకుల సహకారంతో 25 సీసీ కెమెరాలను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్యాల సీ.ఐ రవి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల భద్రత కోసం ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ సీసీ కెమెరాలు ముఖ్యమైన కూడళ్లలో, గ్రామంలో యొక్క ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడంలో,నిందితులను గుర్తించడంలో, విచారణలను వేగవంతం చేయడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాలు గ్రామాల భద్రతకు రక్షణ కవచంలా నిలుస్తాయని అన్నారు. సీసీ కెమెరాలకు



ఏర్పాటులో సహకరించిన గణేష్ మండప నిర్వాహకులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్,స్థానికులు పాల్గొన్నారు.

# గురువులు సమాజ నిర్మాతలు

**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ సెప్టెంబర్ 04 :** మండలంలోని మన్నెంపల్లి గ్రామ తాజా, మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ?ర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పాఠశాలల ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులను అందజేసే గురువుల పాత్ర అనన్యమని కొనియాడారు. డాక్టరైనా, సైంటిస్ట్ అయినా, బిజినెస్‌మెన్ అయినా, ముఖ్యమంత్రి అయినా.. ప్రధాన మంత్రి అయినా, రాష్ట్రపతి అయినా అందరూ గురువు తీర్చిదిద్దనవారే అని పేర్కొన్నారు. గురువు చేతిలోనే దేశ భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు బంగారు బాటలు వేయాలని కోరారు. గురువులకు చేసే సేవ దైవ సేవతో సమానమని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు,మంజుల,ఉపాధ్యాయులు మరియు నాయకులు నార్ల అశోక్, బోయిని శ్రీకాంత్, అశోధ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మీలాద్ ఉన్ నబి వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 4 :** పెద్దపల్లి జిల్లాలో మిలాద్ ఉన్ నబి వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కమాన్ పూర్ మండలంలో గుండారం తో పాటు కమాన్ పూర్ రామగిరి మండలం లో గోదావరిఖని మంథని పెద్దపల్లి తదితర ప్రాంతాల్లో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి వేడుకలు రాంగా నిర్వహించుకున్నారు. ఆయా పట్టణాల్లో గ్రామాల్లో మజీద్ లలో రాత్రంతా జాగారాలు నిర్వహించారు. అలాగే మిలాద్ ఉన్ నబి విశిష్టత గురించి మత గురువులు వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. వేడుకల్లో రఫీక్ అహ్మద్ ఖాన్, షౌకత్ ఖాన్, హబీబ్ 108, మతిన్ షాబాజ్ ఖాన్, ఇంతియాజ్, పాటు భారీ ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు. మజీద్ లను రంగురంగుల దీపాలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు.

### ప్రవక్త పలుకులు...

# సాఫల్యానికి సోపానాలు

ఇతరులు మనల్ని ప్రేమించాలని, గౌరవించాలని ఎలాగైతే కోరుకుంటామో, మనం కూడా ఇతరులపట్ల అలానే మసలుకోవాలి. ఈ భూప్రపంచంలో మానవ జీవితం ఎలాంటి ఆటుపోట్లు, సమస్యలు లేకుండా సాగిపోవాలంటే కొన్ని సిద్ధాంతాలను, నియమాలను పాటించాలి. అయితే అవి స్వయంకల్పితాలు కాకుండా సృష్టికర్త అయిన అల్లాహ్, ఆయన చెప్పిన ధర్మాన్ని ఆయన తరఫున మానవాళికి బోధించిన దైవప్రవక్త ముహమ్మద్ (స) వంటివారు చెప్పినవై ఉండాలి. ఈ సందర్భంలో ముహమ్మద్ (స) ప్రవచించిన కొన్ని ధార్మిక విషయాలను తెలుసుకుందాం.

1. హరాం (నిషిద్ధాలకు దూరంగా ఉండటం) 2. అల్లాహ్ మీ అదృష్టంలో రాసిన దానిపట్ల సంతృప్తితో ఉండటం 3. ఇరుగుపొరుగులతో సత్ప్రవర్తన కలిగి ఉండటం, 4. ఇతరులు మీ పట్ల ఎలాంటి వైఖరి అవలంబించాలని మీరు కోరుకుంటారో, మీరూ ఇతరుల పట్ల అలాంటి వైఖరినే ప్రదర్శించడం. 5. సాటివారిని ఎగతాళి చేయకుండా ఉండడం, వారిని చూసి నవ్వుకోకుండా ఉండటం.

దైవ ప్రవక్త ముహమ్మద్ (స) ప్రవచించిన ఈ ధర్మాలను పాటిస్తే మన సమాజం అన్నిరకాల రుగ్మతల నుంచి బయట పడగలుగుతుంది. నిషిద్ధాలకు దూరంగా ఉంటే గొప్ప దైవభక్తి పరులవుతారన్నారు ప్రవక్త మహనీయులు. అంటే ధర్మసమ్మతం కాని ప్రతిదీ అధర్మమే, నిషిద్ధమే. సృష్టికర్తను వదిలి సృష్టిరాశుల్ని పూజించడం, తల్లిదండ్రులకు సేవచేయకుండా, వారి ఆదేశాలను ధిక్కరించడం, హింసాదౌర్జన్యాలు, రక్తపాతం, జూదం, మద్యపానం, వ్యభిచారం, అవినీతి, అక్రమాలు, అనాథల ఆస్తిని అపహరించడం, ఇతరుల మత విశ్వాసాలను దెబ్బ తీయడం వంటి అనేక విషయాలన్నీ హరాం. అంటే అధర్మం, నిషిద్ధం. వీటికి దూరంగా ఉండటం నిజంగా గొప్ప ఆరాధన. అందుకే వీటికి దూరంగా ఉన్న వారు గొప్ప దైవభక్తి పరులు అన్నారు ప్రవక్త మహనీయులు. ఇక రెండవ విషయానికి వస్తే, అల్లాహ్ మన అదృష్టంలో ఎంత రాస్తే అంత తప్పక లభించి తీరుతుంది. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా దానిని పెంచడం కాని, తగ్గించడం కాని చెయ్యలేరు అన్న విషయాన్ని విశ్వసించి, ఉన్నదానిలోనే తృప్తిపడే వారి మనసులో ఒక విధమైన మనశ్శాంతి, ప్రశాంతత ఉంటాయి. లేనిదానికోసం వెంపర్లాట ఉండదు. అందుకే దైవ ప్రవక్త ముహమ్మద్ (స) ఇలాంటి వారిని ఎవరి అవసరం లేని సంపన్నులు అన్నారు. మిగతా రెండు విషయాలను తీసుకుంటే ఇతరులు మనల్ని ప్రేమించాలని, గౌరవించాలని ఎలాగైతే కోరుకుంటామో, మనం కూడా ఇతరులపట్ల అలానే మసలుకోవాలి. ఎవరి దుర్నడత కారణంగా అతడి పొరుగువారు సురక్షిత లంగా ఉండరో, అతడు ముస్లిం కాదు అన్నారు ముహమ్మద్ ప్రవక్త ఒక ప్రవచనంలో. ఒకరి గౌరవ మర్యాదలపై, ధనప్రాణాలపై నోటి ద్వారాగాని, చేతిద్వారా గాని ఎలాంటి దాడీ చేసే హక్కు, అధికారం ఎవరికీ లేదు. అందుకని మనం మనకోసం ఎలాంటి స్థితిని కోరుకుంటామో, పరులకోసం కూడా అలాంటి స్థితినే కోరుకోవాలి. దీనికి భిన్నంగా పరుల కీడు కోరేవారు ముస్లింలు కాలేరు అని ప్రవక్త మహనీయులు స్పష్టం చేశారు. అలాగే అధికంగా నవ్వడం కూడా మంచిది కాదు. నవ్వు దివ్య ఔషధం ఐనప్పటికీ మితిమీరితే అనర్థమే. అల్లాహ్ నామస్మరణలో హృదయం సజీవంగా ఉంటుంది. అల్లాహ్ను విస్మరించి, ప్రాపంచిక వినోదంలో మునిగి తేలడం వల్ల హృదయం నిర్జీవమయ్యే ప్రమాదం ఉంది. అందుకే మితిమీరి నవ్వడం, ఇతరులను గేలిచేయడం మంచిది కాదన్నది ప్రవక్త ప్రవచన సారం. చిరునవ్వు సదా అభిలషణీయమే. ముహమ్మద్ ప్రవక్త (స) ప్రవచించిన ఈ విషయాలను గమనంలో ఉంచుకుని ఆచరించగలిగితే సమాజం నిజంగానే శాంతి సామరస్యాలతో తులతూగుతుంది. పరలోక సాఫల్యం ప్రాప్తిస్తుంది. నేడు మహమ్మద్ ప్రవక్త జన్మదినం మీలాదున్నబీ సందర్భంగా ప్రత్యేక వ్యాసం

**ముఫ్తి మహమ్మద్ ఘియస్ మొహియుద్దీన్**
**అధ్యక్షులు మజ్లీస్ తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

